

## బకాయిలు చెల్లించకపోతే ఆకస్మిక సమ్మె

### 27న చలో విజయవాడ : జెఎసి

**భీమవరం** :ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు అందించాలని కోరుతూ ఈ నెల 27వ తేదీన చేపట్టనున్న చలో విజయవాడను జయప్రదం చేయాలని జెఎసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఛైర్మన్ చోడగిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే ఆకస్మిక సమ్మె చేపట్టేందుకు సిద్ధం గా ఉన్నామని హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు, ఉపాధ్యా యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయాలని సమయం ఇచ్చినా పట్టించుకోలేదని, ఈ నేపథ్యంలో అనివార్య కారణాల వల్ల పోరాటంలోకి వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధి కారి బి.గోపీ మూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, భీమవరం తాలూకా జెఎసి ఛైర్మన్ వి.జానకిరామ్ పాల్గొన్నారు.




పితాని సత్యనారాయణ



నిమ్మల రామానాయుడు




మంతెన రామరాజు



కొలుసు పార్థసారథి




ఆరిమిల్లి రాధాకృష్ణ



బడేటి చంటి

# కేరింతలు.. కోపగింతలు..!



సొంగా రోషన్ కుమార్

**టిడిపి, జనసేన తొలి జాబితాలో రెండు జిల్లాలో ఏడు స్థానాలకు అభ్యర్థులు ఖరారు**

**మరో ఏడుస్థానాలకు సంబంధించి వీడని సస్పెన్షన్**

**ప్రకటించిన స్థానాలన్నింటిలోనూ టిడిపి అభ్యర్థులే**

**5చోట్ల తాజా, మాజీ ఎంఎల్ఎలే, 2 స్థానాల్లో కొత్త ముఖాలు**

**తాడేపల్లిగూడెం, ఉంగుటూరు స్థానాలపై వీడని ఉత్కంఠ**

**న్యూజివీడు, ఏలూరు, తణుకు, ఉండిలో అసంతృప్తి జ్వాలలు**

**ఇండిపెండెంట్‌గా బరిలో దిగే ఆలోచనలో ఆశావహులు**

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

టిడిపి, జనసేన అసెంబ్లీ అభ్యర్థులకు సంబంధించి శనివారం విడుదలైన తొలి జాబితాలో ఏడు స్థానాలకు సంబంధించిన పేర్లు ఖరారయ్యాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ స్థానాలు ఉండగా తొలి జాబితాలో ఏడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా మరో ఏడు స్థానాలకు సంబంధించి ఇంకా సస్పెన్షన్ నెలకొంది. ప్రకటించిన ఏడుగురు అభ్యర్థులు టిడిపి తరపు నుంచి పోటీ చేస్తున్నవారే ఉన్నారు. జనసేనకు రాష్ట్ర వ్యాప్తంగా 24 అసెంబ్లీ, మూడు ఎంపీ స్థానాలు కేటాయిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ జిల్లాలో జనసేన పోటీ చేయనున్న నియోజకవర్గాలకు సంబంధించి ఒక్క అభ్యర్థి పేరు కూడా తొలి జాబితాలో ప్రకటించకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రకటించిన ఏడు స్థానాలకు సంబంధించి టిడిపి అభ్యర్థులే ఉన్నారు. ఆచంట నుంచి మాజీ ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ. పాలకొల్లు నుంచి సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, ఉండి నుంచి సిట్టింగ్ ఎంఎల్ఎ మంతెన రామరాజు ఉండగా, తణుకు నుంచి మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏలూరు నుంచి బడేటి రాధాకృష్ణ (చంటి), చింతలపూడి నుంచి సొంగా రోషన్‌కుమార్, న్యూజివీడు నుంచి కొలుసు పార్థసారధి పేర్లు ఖరారు చేశారు. వీరిలో ముగ్గురు సిట్టింగ్ ఎంఎల్‌లు కాగా, ఇద్దరు మాజీ ఎంఎల్ఎలు ఉన్నారు. చింతలపూడి, ఏలూరు బరిలో కొత్త ముఖాలు నిలవనున్నాయి. జనసేన, టిడిపి నాయకుల్లో ఉత్కంఠ రేపుతున్న తాడేపల్లిగూడెం, ఉంగుటూరు స్థానాలకు సంబంధించి మాత్రం తొలి జాబితాలో ప్రకటన లేకుండా పోయింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నెల 28న తాడేపల్లిగూడంలో టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల సభ జరగనుండడంతో ఈ రెండు స్థానాలకు సంబంధించి ప్రకటన చేయలేదన్నట్లు తెలుస్తోంది. ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులుగా ఉన్న గన్ని వీరాంజనేయులకు తొలి జాబితాలో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో జనసేనలో కీలకనేతగా ఉంటూ తాడేపల్లిగూడెం టిక్కెట్ ఆశిస్తున్న బొలిశెట్టి శ్రీనివాస్‌కు తొలిజాబితాలో సీటు ఖరారు కాలేదు. భీమవరం నుంచి పవన్‌కళ్యాణ్ పోటీ చేస్తారన్న ప్రచారం సాగుతున్నా తొలి జాబితాలో మాత్రం ప్రకటించలేదు. దీంతో జిల్లాలోని జనసేన నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తొలి జాబితాలో స్థానం దక్కించుకున్న అభ్యర్థుల అభిమానుల్లో, నాయకుల్లో కేరింతలు వెల్లువెత్తాయి. టపాసులు పేల్చి మరీ సందడి చేశారు. తమ నాయకునికి ఇంక తిరుగులేదని, గెలుపు తమదేనంటూ నినాదాలు హోరెత్తాయి. మరోపక్క టిక్కెట్ రాని అభ్యర్థులు, వారి అనుచరగణం మాత్రం కోపోద్రిక్తులు అవుతున్నారు.

**సెగలు కక్కుతున్న అసంతృప్తి జ్వాలాలు**

టిడిపి, జనసేన తొలి జాబితాలో ఏడు స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ప్రకటన జరిగింది. ఆయా స్థానాల్లో టిక్కెట్ రాని ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి జ్వాలలు రేగుతున్నాయి. గడిచిన ఐదేళ్లుగా నియోజకవర్గాల్లో పార్టీ తరపున పనిచేస్తున్నా తమకు టిక్కెట్ ఇవ్వకపోడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు జనసేనలో చేరిన రెడ్డి అప్పనాయుడు ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చెందారు. అప్పటి నుంచి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సైతం కొనసాగిస్తున్నారు. తొలిజాబితాలో ఏలూరు నుంచి టిడిపి అభ్యర్థిగా బడేటి చంటి పేరును ప్రకటించారు. దీంతో రెడ్డి అప్పలనాయుడు, తన అనుచరగణం తీవ్ర అంసతృప్తితో ఉన్నారు. జనసేనకు రాజీనామా చేసి ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని అప్పలనాయుడు అనుచరులు గట్టిగా పట్టుపడుతున్నట్లు సమాచారం. అదే జరిగితే టిడిపి, జనసేన అభ్యర్థికి ఎంతమేర నష్టం చేకూరుతుందో అన్న లెక్కలు కడుతున్న పరిస్థితి నెలకొంది. న్యూజివీడులో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉంటూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ముద్దర బోయిన వెంకటేశ్వరరావును కాదని, వైసిపి నుంచి టిడిపిలో చేరిన పెనమలూరు ఎంఎల్ఎ చెందిన కొలుసు పార్థసారధికి టిడిపి టిక్కెట్ ఇచ్చింది. దీంతో ముద్దరబోయిన వైసిపిలో వెళ్లడానికి సైతం ప్రయత్నాలు కొనసాగించడంతోపాటు, అవసరమైతే ఇండిపెండెంట్‌గా పోటీచేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. తణుకు నియోజవర్గానికి సంబంధించి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా విడివాడ రామచంద్రరావు ఉన్నారు. వారాహి యాత్రలో భాగంగా తణుకులో పర్యటించిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విడివాడకు టిక్కెట్ ఖాయమంటూ ప్రకటించారు. ఇప్పుడు తణుకు నుంచి టిడిపి తరపున మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ పేరు ఖరారు చేశారు. దీంతో విడివాడ తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు చెబుతున్నారు. ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ఆయన అనుచరగణంలో నెలకొంది. ఉండి నియోజకవర్గ టిడిపి సిట్టింగ్ ఎంఎల్ఎ మంతెన రామరాజుకు అధిష్టానం మరోసారి సీటు ఖరారు చేసింది. దీంతో ఉండి టిక్కెట్ ఆశిస్తున్న మాజీ ఎంఎల్ఎ శివరామరాజు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు చెబుతున్నారు. జాబితా ప్రకటన రాగానే ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయన వెంటనే వెళ్లిపోయినట్లు తెలిసింది. ప్రకటించిన ఏడు స్థానాల్లో ఆచంట, పాలకొల్లు, చింతలపూడి స్థానాల్లో మినహా మిగిలిన నాలుగు స్థానాల్లోనూ అసంతృప్తి జ్వాలలు రేగుతున్నాయి. టిడిపి, జనసేన అధినాయకులు వీటిని ఏవిధంగా చల్లారుస్తారో వేచిచూడాల్సి ఉంది. సదరు అసంతృప్తి నాయకులు ఏవిధంగా ముందుకు సాగుతారో చూడాల్సి ఉంది.

**టిడిపి, జనసేన తొలి జాబితాలో ప్రకటించిన అభ్యర్థులు వీరే**

1.ఆచంట : పితాని సత్యనారాయణ (టిడిపి)
2.పాలకొల్లు : నిమ్మల రామానాయుడు (టిడిపి)
3.ఉండి : మంతెన రామరాజు (టిడిపి)
4. న్యూజివీడు : కొలుసు పార్థసారధి (టిడిపి)
5. తణుకు :ఆరిమిల్లి రాధాకృష్ణ (టిడిపి)
6. ఏలూరు : బడేటి రాధాకృష్ణ (చంటి) (టిడిపి)
7. చింతలపూడి- సొంగా రోషన్ కుమార్ (టిడిపి)

## నేడు గ్రూప్ - 2 పరీక్షకు సర్వం సిద్ధం

**అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు**

**జిల్లా జాయింటు కలెక్టరు రామ్ సుందర్ రెడ్డి**

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు ఉదయం 9:30 గంటల నుంచి 10 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్‌తో కలిపి 10:15 గంటల వరకూ అనుమతించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 14,546 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిమిత్తం 17 మంది రూట్ ఆఫీసర్లు (సీనియర్ జిల్లా స్థాయి అధికారులు), 37 మంది లైజన్ ఆఫీసర్ల (మండల స్థాయి అధికారులు)ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలకు అనుమతి లేదు**

గ్రూప్ - 2 పరీక్షకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలకు అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డు, మొదలైనవి) తీసుకురావాలని పేర్కొన్నారు. వికలాంగులు, గర్భిణుల కోసం గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కల్పించామని, 144 సెక్షన్ ఉంటుందని తెలిపారు. గ్రూప్-2 పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

## ఉండి మాజీ ఎంఎల్ఎ శివకు షాక్ !

**సెట్టింగ్ ఎంఎల్ఎ రామరాజును ఎంఎల్ఎ అభ్యర్థిగా ప్రకటించిన టిడిపి అధిష్టానం**

**శివ పయనమెటోనని సర్వత్రా చర్చ**

**కాక పుట్టిస్తున్న ఉండి రాజకీయం**

ప్రజాశక్తి - భీమవరం

ఉండి మాజీ ఎంఎల్ఎ వేటూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివకు) టిడిపి అధిష్టానం షాక్ ఇచ్చింది. సెట్టింగ్ ఎంఎల్ఎ మంతెన రామరాజును రాబోయే ఎన్నికలకు ఉండి ఎంఎల్ఎ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించింది. దీంతో ఉండి నియోజకవర్గ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఇదిలా ఉంటే శివరామరాజు పయనం ఎటో అని సార్వత్రా చర్చ సాగుతోంది.



టిడిపి అధినేత చంద్రబాబు ఉండవల్లి తన నివాసంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను శనివారం ప్రకటించారు. దీనిలో టిడిపికి సంబంధించి 94 మంది అభ్యర్థులు, జనసేన నుంచి ఐదుగురు అభ్యర్థులను ప్రకటించారు. జిల్లాలో తణుకు, పాలకొల్లు, ఆచంటతో పాటు ఉండి నియోజకవర్గాలకు ఎంఎల్ఎ అభ్యర్థుల ఎంపిక తొలి జాబితాలో ప్రాధాన్యత దక్కింది. టిడిపి ఆవిర్భావం నుంచి ఉండి నియోజకవర్గంలో ఒక్కసారి మినహా మిగిలిన అన్నిసార్లూ టిడిపి విజయకేతనం ఎగరేసింది. 2009, 2014లో ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు శివరామరాజు ఎంఎల్ఎగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కొన్ని అనివార్య కారణాల వల్ల శివరామరాజు నరసాపురం ఎంపీగా, రామరాజు ఉండి ఎంఎల్ఎగా పోటీ చేశారు. అయితే ఎంపీగా శివ పరాజయం పాలవ్వడం, ఎంఎల్ఎగా రామరాజు గెలుపొందడం జరిగింది. అయితే కొన్నాళ్ల పాటు ఈ ఇరువురూ బాగానే ఉన్నప్పటికీ తర్వాత పరిస్థితుల ప్రభావంతో వైరుధ్యం పెరిగింది. ఇది రానురాను మరింత ముదిరి పాకమైంది. మాజీ ఎంఎల్ఎ, ఎంఎల్ఎ మధ్య సఖ్యత లేకపోవడంతో నియోజకవర్గ పార్టీలో అనేక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ పరిణామానికి తెలుగు తమ్ముళ్ల తలలు పట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఇరువురు వేర్వేరుగా పార్టీ కార్యాలయాలు ప్రారంభించి పార్టీ కార్యక్రమాలను కూడా వేర్వేరుగా నిర్వహించడం ప్రారంభించారు. ఎంఎల్ఎ రామరాజు ఇంటింటా ప్రచారం చేస్తూ ముందుకు సాగుతుంటే మాజీ ఎంఎల్ఎ శివరామరాజు మాత్రం తన శివ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనారోగ్యానికి గురైన వారికి ఆర్థిక సహకారం అందజేస్తూ వారికి అండగా నిలబడుతూ ముందుకు సాగుతున్నారు. అయితే గత కొన్ని రోజుల నుంచి ఉండి నియోజకవర్గంలో టిక్కెట్ల రగడ తారస్థాయికి చేరింది. టిక్కెట్ తనదేనంటూ ఎంఎల్ఎ రామరాజు, మాండేట్ తనదేనంటూ మాజీ ఎంఎల్ఎ శివరామరాజు బహిరంగంగా ప్రకటనలు కూడా చేసుకున్నారు. తనకు సీటు కేటాయించకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థిగానైనా పోటీ చేస్తానని శివరామరాజు ఇటీవల ప్రకటించారు. ఎంఎల్ఎ రామరాజుకు సీటు కేటాయించకపోతే మూకుమ్మడిగా రాజీనామా చేసేందుకు ఒక వర్గం కూడా సిద్ధమైనట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ఏర్పడిన గందరగోళ పరిస్థితులు పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లాయి. అయితే అధిష్టానం మాత్రం సెట్టింగ్ ఎంఎల్ఎ రామరాజు వైపు మొగ్గుచూపింది. దీంతో శివ వర్గం తీవ్ర అసంతృప్తిలో ఉంది. ఈ నేపథ్యంలో మాజీ ఎంఎల్ఎ శివరామరాజు ప్రయాణమెటో అన్న దానిపై సార్వత్రా చర్చ జరుగుతోంది. టిడిపిలో నిలకడగా ఉండిపోతారా, లేక వేరే పార్టీ నుంచి పోటీ చేస్తారా, అవసరమైతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీకి దిగుతారా అనే దానిపై చర్చ సాగుతోంది.

**శివ పయనం ఎటు... ?**

**ఆకివీడు** :ఉండి అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి సిట్టింగ్ ఎంఎల్ఎ రామరాజు పేరు ప్రకటించడంతో మాజీ ఎంఎల్ఎ వేటుకూరి శివరామరాజు పరిస్థితి అయోమయంగా మారింది. గత ఎన్నికల్లో నరసాపురం పార్లమెంటు నుంచి లోక్‌సభకు పోటీ చేసిన శివరామరాజు ఓటమి చెందారు. శివను లోక్‌సభకు పోటీకి పంపడంతో ఆ స్థానం మంతెన రామరాజు (రాంబాబు)కు కేటాయించారు. రామరాజు ఉండి అసెంబ్లీ నుంచి ఎంఎల్ఎగా గెలుపొందారు. 2019 ఎన్నికల సమయంలోనే వీరిద్దరి మధ్య సంబంధాలు బెడిసి కొట్టాయి. అయితే నరసాపురం పార్లమెంటు నుంచి పోటీ చేసిన శివ ఓటమిపాలైన తరువాత 2023 నవంబర్ వరకూ ఆయన ఎక్కడున్నారో ఎవరికీ తెలీదు. మరలా నాలుగు నెలల క్రితం నుంచి శివ తిరిగి ఉండి నియోజకవర్గంలో చురుగ్గా తిరుగుతున్నారు. మూడు రోజుల నుంచి టికెట్ తనకు వచ్చేసిందని, ప్రకటన ఒకటే ఆలస్యం అంటూ ప్రచారం జరిగింది. ఇంతలో టిడిపి, జనసేన అభ్యర్థుల ప్రకటన రావడం ఉండి అసెంబ్లీ నుంచి సిట్టింగ్ ఎంఎల్ఎ రామరాజు పేరు ప్రకటించడంతో శివ కంగుతున్నారు. ఈ దశలో శివ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా, లేక పార్టీలోనే కొనసాగుతారా అని చర్చనీయాంశంగా మారింది.

**టిడిపికి రాజీనామా చేసే యోచనలో శివ?**

ప్రజాశక్తి - భీమవరం

టీడీపీకి కంచుకోట ఉండి నియోజకవర్గం లో ఆగ్రహజ్వాలలు రగులుతున్నాయి. శివరామరాజు అలియాస్ కలవపూడి శివను కదని సెట్టింగ్ ఎంఎల్ఎ మంతెన రామరాజుకు సీటు కేటాయించడంతో శివరామరాజు వర్గం భగ్గుమంటోంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రెండు సార్లు ఎంఎల్ఎగా గెలిచిన శివరామరాజును పక్కన పెట్టి మంతెన రామరాజుకు టిక్కెట్ ఇవ్వడంపై ఉండి నియోజకవర్గంలోని శివరామరాజు వర్గం నివురుగప్పిన నిప్పులా రగిలిపోతోంది. అవసరమైతే ఇండిపెండెంట్‌గా గెలిపించుకుంటామంటూ రెబల్ అభ్యర్థిగా బరిలో దిగాలంటూ కేడర్ ఒత్తిడి తెస్తోంది. పక్క పార్టీలు ఎన్ని ఆశలు పెట్టినా, పదవులు ఆశ చూపినా, పార్టీ జెండా మోస్తూ ప్రజా సేవకుడిగా నియోజకవర్గ ప్రజలకు ఆత్మీయుడుగా ఉన్న శివరామరాజుకు ఎంపీ సీటు అయినా కేటాయించాలని, ఆయనకు న్యాయం చేయకుంటే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని కేడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుంది. ఉండి అభ్యర్థిగా టిక్కెట్ తనకే వస్తుందని ఆశలు పెట్టుకున్న శివరామరాజుకు చంద్రబాబు నమ్మకం ద్రోహం చేశారంటూ కేడర్ రగలిపోతోంది. టిక్కెట్ దక్కకపోవడంతో కలవపూడి శివ రాజీనామా చేస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. తీవ్ర మనోవేదనకు గురైన శివరామరాజు నియోజకవర్గ ప్రజలు అభిప్రాయం తీసుకుని తన నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. వైసిపి పార్టీ గెలుపు గుర్రాల కోసం శివపై ఫోకస్ పెట్టింది. తన నిర్ణయం కొద్ది రోజుల్లో ప్రకటిస్తానని కలవపూడి శివ తెలిపినట్లు సమాచారం.

## ఒపిఎస్ సాధించే వరకూ పోరాటం

**ఎంపీ, ఎంఎల్ఎలకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసిన యుటిఎఫ్ నేతలు**



వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్‌కు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి - భీమవరం

ఒపిఎస్ సాధించే వరకూ పోరాటం కొనసాగిస్తామని యుటిఎఫ్ నేతలు స్పష్టం చేశారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఐదేళ్లవుతున్నా హామీని అమలు చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రభుత్వం మోసం చేస్తోందని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమయ్యారని హెచ్చరించారు. ఒపిఎస్ సాధన కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా జిల్లాలోని ఎంపీలు, ఎంఎల్ఎలు, ప్రజా ప్రతినిధులకు యుటిఎఫ్ నేతలు వినతి పత్రాలు అందజేశారు. నరసాపురం ఎంపీ కనుమూరి రఘు రామకృష్ణంరాజు, నరసాపురం వైసిపి ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, భీమవరం, ఉండి ఎంఎల్ఎలు గ్రంథి శ్రీనివాస్, మంతెన రామరాజు, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్ నరసింహరాజు, టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మికి వినతిపత్రాలు అందజేసి సమస్యలు విన్నవించారు. వినతి పత్రాలు అందించిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్షుడు పిఎస్.విజయ రామరాజు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్.కుమార బాబ్జి, డి.ఏసుబాబు, మండల నాయకులు బి.నాగబాబు, కెవి.మల్లీశ్వరరావు, విఎస్‌పి.శ్రీనివాస్, కె.త్రిమూర్తులు, నాయకులు ఎం.శివరామరాజు, బి.నరేష్, జి.సుధాకర్, పివి.రమణారావు ఉన్నారు.

**పాలకొల్లు** : ఓట్ ఫర్ ఓపిఎస్ ఉద్యమ కార్యాచరణలో భాగంగా జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజునాయుడుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.రాజశేఖర్, మండల శాఖ అధ్యక్షులు జిప్రకాశరావు, కార్యవర్గ సభ్యులు బి.రాజు, డివి.నరసింహరావు, అంగర రవి, పాకా వెంకన్నబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## గొల్లలకోడేరులో ఘోర అగ్ని ప్రమాదం

### మహిళ సజీవ దహనం

ప్రజాశక్తి - పాలకోడేరు

మండలంలోని గొల్లలకోడేరులో శనివారం చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంలో ఒక మహిళ సజీవ దహనమైంది. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి వివరాల ప్రకారం.. స్థానిక 11వ వార్డులో చేకూరి శ్రీహరిరాజు, రమాదేవిలు దంపతులు రేకుల షెడ్డులో నివసిస్తున్నారు. రమాదేవి కొంతకాలంగా నరాల బలహీనతతో బాధపడుతున్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించింది. ఇంటి పైభాగంలో దట్టమైన పొగలు కమ్ముకుని ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో చుట్టుపక్కల నివసిస్తున్న వారు వచ్చి మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ సమయంలో ఇంట్లోనే ఉన్న రమాదేవి (45) సజీవ దహనమైంది. అగ్ని ప్రమాద సమాచారాన్ని స్థానికులు విఆర్ఒ ఇందిరా దృష్టికి తీసుకెళ్లగా ఆమె ఫైర్‌స్టేషన్‌కి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే రమాదేవి మృతి చెందింది. విషయం తెలుసుకున్న శ్రీహరి రాజు అక్కడకు చేరుకుని బోరున విలపించారు. రమాదేవికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె బెంగళూరులో కోచింగ్ తీసుకుంటుండగా, కుమారుడు ఇంజినీరింగ్ చదువుతున్నారు. అగ్ని ప్రమాదంలో సుమారు లక్ష ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు తెలిపారు. తహశీల్దార్ కె.నాగార్జున, ఎస్ఐ నాలం శ్రీనివాసరావు, ఆర్ఐ నాగభూషణంనాయుడు, విఆర్ఒ ఇందిరా సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గుచ్చుకుంటున్న రాళ్లు.. సర్దుకుంటున్న నేతలు..!




'ఇవి అసలు రోడ్లేనా.. అడుగు తీసి అడుగు వేయలేకపోతున్నాం' మొర్రో అని జనం ఎంత గొంతు చించుకున్నా పట్టని నేతలకు ఎన్నికల వేళ ఆ రాళ్లే గుండెల్లో గుచ్చుకుంటున్నాయి. దీంతో అధికార వైసిపి ప్రజాప్రతినిధులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ రానుండడంతో హడావుడీగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు గ్రామాలకు వెళ్తున్న ఎంఎల్ఎలకు ఆయా ప్రాంతాల ప్రజల నుంచి ఊహించని విధంగా రోడ్ల అంశంపై ప్రతిఘటన ఎదురుకావడంతో ఏం చేయాలా అని తలలు పట్టుకుంటున్న పరిస్థితి. పథకాల గురించి ఎన్ని చెబుతున్నా 'అవన్నీ చేశారు మంచిదే.. కానీ మా ఊరి రోడ్డు సంగతి ఏంటీ' అంటూ నిలదీస్తుండడంతో నేతలకు నోటిమాట రావడం లేదు. 'ఈసారి గెలవగానే రోడ్డు వేసేద్దాంలే' అని సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుంటే గ్రామస్తులే కాకుండా వైసిపి నేతలు సైతం సమేమిరా అంటున్నారు. 'రోడ్డు వేస్తేనే ఓట్లు అడిగేది.. లేదంటే లేదు' అని తెగేసి చెబుతుండటంతో ఎంఎల్ఎలు కంగుతింటున్నారు. దీంతో హడావుడీగా తమ మాట వినే కాంట్రాక్టర్లచే టెండర్లు వేయించి కొద్దిపాటి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల ప్రస్తుతం ముమ్మరంగా రోడ్ల నిర్మాణ పనులు సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి అసంతృప్తి సెగలు తగలడమేనని స్పష్టంగా చెప్పొచ్చు. పోలవరం నియోజకవర్గంలో 15, 20 సంవత్సరాలుగా నిర్మాణం చేపట్టని రోడ్లను సైతం ఇప్పుడు హడావుడీగా పనులు చేస్తుండటమే దీనికి నిదర్శనం. ఏదేమైనా ఎన్నికల వేళ అధికార వైసిపికి అన్ని తరగతుల ప్రజల నుంచి ప్రతిఘటన ఎదురవుతుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. అంగన్వాడీలు, ఎస్ఎస్ఎ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు సమ్మె చేపట్టి నిర్దిష్ట డిమాండ్లు కొన్ని సాధించుకున్నారు. ఇక ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిలు, ఐఆర్ కోసం వివిధ రూపాల్లో ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. ఫలితంగా కొన్ని బకాయిలు ప్రభుత్వం చెల్లించడం ప్రారంభించింది. ఇవన్నీ చూసిన జనం పోరాడితే గాని తమ సమస్యలు పరిష్కరించదనే అంశాన్ని గుర్తించి తమ గ్రామాలకు వస్తున్న ప్రజాప్రతినిధులకు తమ డిమాండ్లు విన్పిస్తున్నారు. సంక్షేమ పథకాలే ఊపిరిగా భావించిన అధికార పార్టీకి ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడటం లేదు. దీంతో హడావుడీగా కొన్ని సమస్యలైనా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. దీంతో 'పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప' అన్న మహాకవి శ్రీశ్రీ స్థాయిలో కాకపోయినా పోరాడితే సమస్యలు ఎంతోకొంత పరిష్కారమవుతాయని జనం చర్చించుకోవడం విశేషం.

ఇక జీలుగుమిల్లిలోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహంలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం తీవ్ర కలకలం సృష్టించింది. గిరిజన సంక్షేమ శాఖ, విద్యాశాఖ స్పందన ఎలాగున్నా వైద్యఆరోగ్య శాఖ స్పందించిన తీరు విద్యార్థుల ప్రాణాలను కాపాడిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెంలోని వసతి గృహంలో విద్యార్థి హత్యకు గురైనప్పుడు అధికారులు హడావుడీ చేశారు. విద్యార్థి హత్య ఘటన పక్కన పెడితే వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలన్నీ బహిరంగమయ్యాయి. తినడానికి ప్లేట్లు సైతం లేవని తేలడం అందరినీ విస్మయపర్చింది. జీలుగుమిల్లి ఘటనలోనూ అవే పరిస్థితులు ప్రత్యక్షమవ్వడం బాధాకరం. గదుల్లో ఫ్యాన్లు అధ్వానంగా ఉండటం, వంట గది అపరిశుభ్రంగా ఉండటంపై జాయింట్ కలెక్టర్, ఎస్‌టి కమిషన్ సభ్యుడు తదితరులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆహార పదార్థాలకు అవసరమైన సరుకులు సరఫరా చేసే పంపిణీదారుడుపై, మెస్ కాంట్రాక్టర్‌పైగానీ ఎవరూ నోరు మెదపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అయితే ఘటన జరిగి ఐదు రోజుల తర్వాత ఆ వసతిగృహానికి వెళ్లిన డిఎంహెచ్ఒ అక్కడి పరిస్థితులు చూసి నిర్ఘాంతపోయారంటే అధికారుల నిర్లక్ష్యం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఘటన అనంతరం అధికారుల రాకతోనైనా వార్డెన్, ప్రిన్సిపల్, ఎటిడబ్ల్యూఒ తదితరులు వసతిగృహంలో మెరుగైన వసతులు కల్పించలేకపోయినా కనీసం పరిశుభ్రంగా ఉంచడం ఏమంత కష్టం కాదు. అయితే దానికి భిన్నంగా ఇప్పటికీ వసతిగృహంలో పరిస్థితులు మెరుగుపడకపోగా నానబెట్టిన మినపప్పు దుర్వాసన వస్తుండటంతో డిఎంహెచ్ఒ ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి రావడానికి ఐటిడిఎ, గిరిజన సంక్షేమాధికారుల ఉదాశీనతే కారణమని చెప్పొచ్చు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి హాస్టళ్లలో పరిస్థితులపై అధ్యయనం చేసి సౌకర్యాల మెరుగుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని జీలుగుమిల్లి ఘటన చెప్పకనే చెబుతోంది.

- వివిఎస్‌ఎస్‌వి.ప్రసాద్

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**భీమవరం రూరల్** :ముందస్తు అరెస్టులు, నోటీసులతో ఉద్యమాలను ఆపలేరని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రకాశం అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు చలో విజయవాడకు వెళ్లకుండా ఆయనకు వన్ టౌన్ పోలీసులు నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ చలో విజయవాడకు వెళ్లకుండా ముందస్తుగా పోలీసు నోటీసులు ఇచ్చి నిర్బంధించడాన్ని ఆయన ఖండించారు

## 3న పల్స్ పోలియో జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - భీమవరం

రెండు చుక్కలతో నిండు నూరేళ్ల రక్ష అని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే నెల మూడో తేదీన నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా జిల్లాలో నిర్వహించే పల్స్ పోలియో ఏర్పాట్లపై శనివారం స్థానిక కలెక్టరేట్‌లో డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూర్యానారాయణ, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే పోలియో నిర్మూలన వంద శాతం సాధ్యం అవుతుందన్నారు. అనంతరం పల్స్‌పోలియో చుక్కలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కె.చెన్నయ్య, జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యూనికేషన్ అధి.కారి డాక్టర్ డి.సుధాలక్ష్మి, ఆరోగ్య శ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కీర్తికిరణ్, జిల్లా విద్యాశాఖాధి.కారి ఆర్.వెంకటరమణ, జిల్లా పంచాయతీ శాఖాధికారి ఆర్.విక్టర్, విద్యుత్ శాఖ ఇఇ ఫీర్‌అహ్మద్ ఖాన్, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి జి.గణపతిరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి కె.శోభారాణి పాల్గొన్నారు.

## అందే బాపన్న సేవలు స్ఫూర్తిదాయకం

**ప్రజాశక్తి - నరసాపురం**

న్యాయవాద వృత్తి నైపుణ్యంలో సీనియర్ న్యాయవాదులు అవలంబించిన క్రమశిక్షణ, సాంప్రదాయాలను నేటి న్యాయవాదులు పాటిస్తూ ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు కోరారు. నరసాపురంలోని న్యాయస్థానాల ప్రాంగణంలో సీనియర్ న్యాయవాది, క్రిమినల్ లాయర్ అందే బాపన్న చిత్ర పటాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఉద్దండులైన న్యాయమూర్తులను, న్యాయవాదులను అందించిన ఘన చరిత్ర నరసాపురం బార్ అసోసియేషన్‌కు ఉందని తెలిపారు. నరసాపురం న్యాయస్థానంలో అందే బాపన్న అందించిన సేవలు స్ఫూర్తిదాయకమైనవన్నారు.

## 9న జాతీయ లోక్ అదాలత్

**ప్రజాశక్తి - భీమవరం**

వచ్చే నెల తొమ్మిదో తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఒకటో అదనపు సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు కోరారు. స్థానిక కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎక్సైజ్ కేసులు, ఫారెస్ట్, పోలీస్ స్టేషన్లకు సంబంధించిన క్రిమినల్ కేసులు, భీమవరం ఎక్సైజ్ స్టేషన్లకు సంబంధించిన ఎక్సైజ్ కేసులు రాజీ చేసి కక్షిదారులకు సమన్యాయం చేయాలని కోరుతూ పోలీస్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రతి కోర్టులోనూ నిర్వహిస్తున్న ముందస్తు లోక్ అదాలత్ బెంచ్‌లను ఉపయోగించుకోవాలన్నారు.

**తణుకు రూరల్ :** లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు ఇద్దరికీ సత్వర పరిష్కారం లభిస్తుందని నాలుగో అదనపు జిల్లా జడ్జి, లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్పర్సన్ డి.సత్యవతి అన్నారు. తణుకు కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తణుకు కోర్టు ఆవరణలో మార్చి తొమ్మిదో తేదీ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు వినియోగించుకోవాలని తెలిపారు.

## నిబద్ధతకు నిదర్శనం కవివర్మ కలిదిండి

### సంస్మరణ సభలో వక్తలు

**ప్రజాశక్తి - భీమవరం**

కవివర్మ కలిదిండి నిబద్ధతకు నిదర్శనమని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల మృతి చెందిన కవివర్మ కలిదిండి సంస్మరణ సభ భీమవరం పాడి, రైస్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో కుమార్ కూనపరాజు, ప్రజానాట్యమండలి నాయకులు చైతన్యప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు కుమార్ కూనపరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, ప్రముఖ కవి ప్రసాదమూర్తి, ముదునూరి శివరామరాజు, దాట్ల దేవదానంరాజు, బివి.ప్రసాద్, చైతన్యప్రసాద్, కొప్పర్తి త్రినాథరాజు మాట్లాడారు. కవి వర్మ కలిదిండితో వారికున్న అనుబంధం, కవి వర్మ రాసిన కవితలు, చెప్పిన కవిత్వాలు గుర్తు చేశారు. అతని కవిత్వాన్ని, వర్మ స్మృతి కవిత్వాన్ని డిసెంబర్ పుస్తక రూపంలోకి తీసుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. వర్మ సాహిత్యాన్ని తెలుగు సాహితీ వనంలో చిరస్మరణీయంగా పదిలపరిచేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కవి వర్మ భార్య, కుటుంబ సభ్యులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## ఉమాబాలను కలిసిన కిషోర్‌కుమార్

**ప్రజాశక్తి - ఆచంట**

సిఎం జగన్ చిత్తశుద్ధితో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని తరగతులకు అందలం నిలుస్తున్నారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్‌కుమార్ అన్నారు. నరసాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరి ఉమాబాలను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు వైట్ల కిషోర్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ చరిత్రను తిరగరాసి, తొలిసారిగా బిసి మహిళను అభ్యర్థిగా ఎంపికచేసే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన జగన్మోహన్ రెడ్డి ఆశయాన్ని గౌరవించి, గూడూరి ఉమాబాలను గెలిపించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం జగన్నాథపురంలో ఉమాబాలను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శులు దేవిరెడ్డి, రాంబాబు, పప్పు ఉమేష్, చామ శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మనవర్తి విజయ్‌కుమార్, బాలిన వీరాస్వామి, చామన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రజాశక్తి - నరసాపురం**

టిడిపి ఆధ్వర్యంలో పట్టణంలోని 44వ బూత్ కన్వీనర్ షేక్ యునిస్ బేగం ఖమ్మర్, నూర్ అహ్మద్ సహకారంతో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు చేతులమీదుగా పంపిణీ చేశారు.

## 'ఆర్యవైశ్యులకు జగన్ ప్రాధాన్యత'

**ప్రజాశక్తి - పాలకొల్లు**

గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు ఎక్కువ నిధులు ఇచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కె.ప్రసాద్ అన్నారు. పాలకొల్లు వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ సారథ్యంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు అన్ని పదవుల్లో జగన్ ప్రాధాన్యత ఇచ్చారన్నాపరు. గుడాల గోపి మాట్లాడుతూ పట్టణంలోని ఆరు దేవాలయ ఛైర్మన్ పదవుల్లో నాలుగు ఆర్యవైశ్యులకి ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల ఛైర్మన్లు మామిడి వెంకటేశ్వరరావు, సనిశెట్టి భావనారాయణ, నంబూరి గంగాపవన్, బాల రెడ్డియ్య పాల్గొన్నారు.

## సిట్టింగులకు ప్రాధాన్యత

**ప్రజాశక్తి - ఆచంట**

తెలుగుదేశం, జనసేన పొత్తులో భాగంగా టిడిపి అభ్యర్థుల తొలి జాబితా రావడంతో ఆశావాహులు, శ్రేణుల్లో ఉత్కంఠ తొలగింది. పశ్చిమగోదావరి జిల్లాలో టిడిపి అభ్యర్థుల తొలి జాబితాను చంద్రబాబు శనివారం ఉదయం 11 గంటలకు విడుదల చేశారు. జిల్లాలో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ, పాలకొల్లు నుంచి నిమ్మల రామానాయుడు, ఉండి నుంచి మంతెన రామరాజు, తణుకు నుంచి రాధాకృష్ణలకు తొలి జాబితాలో అవకాశం లభించింది.

**ఉండి అసెంబ్లీ బరిలో మంతెన రెండోసారి**

**కాళ్ల :** రాజకీయ చైతన్యం అధికంగా ఉన్న ఉండి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంఎల్ఎ మంతెన రామరాజుకు టిడిపి అభ్యర్థిగా రెండోసారి అధిష్టానం ప్రకటించింది. కాళ్ల మండలం కలవపూడి గ్రామానికి చెందిన మంతెన రామరాజుకు అసెంబ్లీ సీటు దక్కింది. శనివారం ఉమంతెన రామరాజు టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మిని కలిసి ఆశీస్సులు పొందారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు రామరాజు కార్యాలయానికి వెళ్లి అభినందనలు తెలిపారు.

**ఉండి :** ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజును ఉండి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా కేటాయించడం పట్ల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఎంఎల్ఎ రామరాజును కలిసి పుష్పగుచ్చం అందించి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు చెరుకువాడ గ్రామ అధ్యక్షుడు ఇర్రింకి సత్యనారాయణ (బుజ్జి), టిడిపి నాయకులు ఉన్నారు.

**పాలకోడేరు :** ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు మళ్లీ ఎంఎల్ఎగా పోటీ చేసేందుకు టిడిపి అధిష్టానం అవకాశం కల్పించడం పట్ల మండలంలో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రామరాజుకు పుష్పమాలలు, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. మండలంలోని మోగల్లులో బాబుతో నేను, ఇంటింటికి టిడిపి, ఇంటింటికి మన రాంబాబు కార్యక్రమాన్ని శనివారం రెండో రోజు నిర్వహించారు.

**మూడోసారి ఎన్నికల బరిలోకి నిమ్మల**

**పాలకొల్లు :** పాలకొల్లులో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నిమ్మల రామానాయుడు ఎంపికయ్యారు. అందరూ ఊహించిన విధంగా తొలి జాబితాలోనే నిమ్మల అభ్యర్థిత్వం ఖరారైంది. దీంతో మూడోసారి ఎన్నికల బరిలోకి నిమ్మల దిగుతున్నారు. 2014 ఎన్నికల్లో తొలిసారిగా టిడిపి అభ్యర్థిగా నిమ్మల పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 2019లో టిడిపి, వైసిపి, జనసేన త్రిముఖ పోటీలో టిడిపి అభ్యర్థిగా రామానాయుడు ఎన్నికల బరిలో నిలిచి 18,600 మెజారిటీతో గెలిచారు.

**పితానికి టికెట్ ఇవ్వడంపై హర్షం**

**పెనుగొండ :** టిడిపి ఆచంట నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పేరు ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకర్లతో పెనుగొండ సర్పంచి నక్క శ్యామల సోనీ వేద వ్యాస శాస్త్రి, వేంద్ర రాము, కటికరెడ్డి నానాజీ మాట్లాడుతూ పితాని సత్యనారాయణకు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు.



# ఊరించి.. ఉసురుమనిపించి

**ప్రజాశక్తి - భీమవరం**

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పార్టీ శ్రేణులను, అభిమానులను ఊరించి ఉసురుమనిపించారు. మళ్లీ భీమవరం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూసినవారంతా నిరుత్సాహానికి గురయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురు ఎంఎల్ఎ అభ్యర్థులను మాత్రమే ప్రకటించి జనసేన మమ అనిపించింది. భీమవరంలో పవన్‌కళ్యాణ్ పోటీపై ఏర్పడిన సందిగ్ధం వీడకపోవడంతో పార్టీ ముఖ్య నేతలు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుతో కలిసి పవన్‌కళ్యాణ్ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను శనివారం ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిడిపి నుంచి 94 మంది ఎంఎల్ఎ అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించారు. పవన్‌కళ్యాణ్ మాత్రం ఐదుగురు అభ్యర్థులను మాత్రమే ప్రకటించారు. తొలి జాబితాలో జనసేనకు 24 సీట్లు కేటాయించినప్పటికీ ఐదు మాత్రమే పవన్ ప్రకటించడం పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టిడిపి తొలి జాబితాలో టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేరు కూడా ప్రకటించారు. భీమవరం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారని ముందు నుంచి ప్రచారంలో ఉంది. ఇటీవల పవన్ కూడా భీమవరంలో పర్యటించి టిడిపి ముఖ్య నేతలు, ఇన్‌ఛార్జులతో సమావేశం కావడమే కాకుండా మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు, బిజెపి, వైసిపి ముఖ్య నేతలు పాక వెంకటసత్యనారాయణ, గోకరాజు రామరాజులతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఈసారి మళ్లీ పవన్ కళ్యాణ్ భీమవరం నుంచి పోటీ చేస్తారని జరుగుతున్న ప్రచారానికి ఫుల్ స్టాప్ పెడుతూ పవన్ పార్టీ క్యాడర్‌కు పోటీ స్పష్టమైన సాంకేతాలు ఇచ్చారు. దీంతో పవన్ పోటీ ప్రకటించడమే తరువాయిగా అంత భావించారు. అయితే టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల జాబితా ప్రకటనలో భీమవరం నుంచి పోటీ చేస్తున్నట్లు పవన్ ప్రకటించకపోవడం పట్ల పార్టీ క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తుంది. అటు జనసేన ఇటు టిడిపి కూడా పవన్ గెలుపునకు కృషి చేస్తామని పవన్‌కళ్యాణ్‌కు భరోసా కల్పించినప్పటికీ ఎందుకు ప్రకటించలేదని గందరగోల పరిస్థితిలో ఉన్నారు. పవన్ భీమవరం నుంచి కాకుండా వేరే చోట నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నారా లేక భీమవరంలో వేరొక అభ్యర్థిని పోటీలో పెడతారా అనేదానిపై చర్చ సాగుతుంది.

**భీమవరంలో జనసేన అభ్యర్థిని ప్రకటించని పవన్**
**జనసేనని పోటీపై వీడని సందిగ్ధత**
**నిరుత్సాహంలో పార్టీ శ్రేణులు, అభిమానులు**
**నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా అంజిబాబును నియమించే అవకాశం**

**జనసేన భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా అంజిబాబు**

భీమవరం మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు)ను జనసేన నియోజకవర్గ నియమించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. పవన్‌కళ్యాణ్ భీమవరం పర్యటన అనంతరం పవన్ పోటీ చేయకపోతే జనసేన నుంచి తాను పోటీలో ఉంటానని అంజిబాబు చెప్పడం, ఎంఎల్ఎ అభ్యర్థుల తొలి జాబితాలో భీమవరం నుంచి పవన్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించకపోవడం చూస్తుంటే అంజిబాబుకే ఎక్కువ అవకాశాలున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భీమవరం ఇన్‌ఛార్జిగా అంజిబాబును నియమిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూరింది.

# గ్రామాభివృద్ధికి దాట్ల శ్రీదేవి ట్రస్టు కృషి

### నేడు కాళ్లకూరులో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



మినరల్ వాటర్‌ప్లాంట్

**ప్రజాశక్తి - కాళ్ల**

పుట్టిన ఊరిని మరువకుండా కాళ్లకూరు గ్రామాభివృద్ధికి ట్రస్ట్ ద్వారా తన వంతు సాయం అందించడంలో దాట్ల వెంకట రామరాజు ముందు వరుసలో ఉన్నారు. తన కుమార్తె మృతి చెందడంతో 2021లో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి కాళ్లకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలు చేయడంతో మౌలిక వసతుల కల్పనకు, గ్రామం ఆహ్లాదకరంగా మార్చడానికి తమ వంతు కషి చేస్తున్నారు.

కాళ్లకూరులో పలు అభివృద్ధి పనులు, వివిధ పండుగలకు అన్నదాన కార్యక్రమాలు, పేదలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందిస్తున్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కూడా తన వంతు ఆర్థిక సాయం అందిస్తున్నారు. గ్రామంలో ఆక్వా సాగుతో తాగునీరు కలుషితంగా మారింది. ప్రజలకు సురక్షిత నీరు అందించాలనే ఉద్దేశంతో రూ.10 లక్షలతో ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు.

**వేసవిలో కమ్మటి మజ్జిగ చలివేంద్రం**

వేసవిలో మజ్జిగ తాగటం ఎంతో ఆరోగ్యమని కాళ్లకూరులో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. మే, జూన్ నెలలో మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్నారు.



వాటర్‌ట్యాంకర్

**నేడు పలు ప్రారంభోత్సవాలు**

ఉచిత వాటర్ ప్లాంట్, వాటర్ ట్యాంకర్, వ్యాన్ ప్రారంభోత్సవాలు ఆదివారం నిర్వహించనున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులో ఉంచారు. 35 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తారు. మజ్జిగ చలి వేంద్రం ప్రారంభించనున్నారు.

**భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు**
**దాట్ల వెంకటరామరాజు, శ్రీదేవి ట్రస్ట్ అధినేత**

నా సంపాదనలో కొంతమేరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఎంతో మానసిక సంతృప్తినిస్తుంది. దాట్ల శ్రీదేవి జ్ఞాపకార్థంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. ఇప్పటివరకు రూ.80 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు, వివిధ పండుగలకు అన్నదానం, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, కంటి వైద్యం కోసం ఆర్థిక సాయం చేస్తున్నాను. ప్రస్తుతం కాళ్లకూరు గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు రూ.10 లక్షలతో ఆర్ఓ ప్లాంట్, తాగునీటి ట్యాంకర్, వ్యాన్‌లను ఏర్పాటు చేశాం. వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు ట్యాంకర్ ద్వారా తాగునీటిని అందిస్తాం.

# నిధులిచ్చినా అభివృద్ధి చేసుకోపోతే ఎలా..!

### మండల సమావేశంలో ఎంపిపి దుర్గాభవాని

**ప్రజాశక్తి - వీరవాసరం**

నిధులిచ్చినా అభివృద్ధి పనులు చేసుకోకపోతే ఎలా అంటూ ఎంపిపి వీరవల్లి దుర్గాభవాణి ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి వీరవల్లి దుర్గాభవాణి అధ్యక్షతన ఇన్‌ఛార్జి ఎంపిడిఒ విజయసారధి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పార్టీలు వేరైనా అభివృద్ధి విషయంలో భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్‌కు లేని భేదం కిందిస్థాయి ప్రజాప్రతినిధులు చూపడం బాధాకరమన్నారు. వీరవాసరం పంచాయతీ పరిధిలో మండల పరిషత్ నిధులు రూ.30 లక్షలు కేటాయించినా సంబంధిత పనులకు తీర్మానాలు ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. కొణితివాడ పంచాయతీ పరిధిలో కూడా ఇచ్చిన నిధులు ఖర్చు చేయకపోవడం ఏంటన్నది అర్ధకావడం లేదన్నారు. అధికార వైసిపి సభ్యులై ఉండి మీ పార్టీ సర్పంచులే మీకు సహకరించడంలేకపోవడం దేనికి సంకేతమంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం వీరవాసరం, కొణితివాడ పంచాయతీల్లో మండల పరిషత్ నిధులతో పనులు చేపట్టేందుకు పంచాయతీ పాలకవర్గాలు ముందుకు రాకపోవడం పట్ల ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు కలుగుజేసుకోని అభివృద్ధి పనులకు ముందుకు రావాలని ఆయనను ఎంపిపి సభాముఖంగా కోరారు. అనంతరం శాఖలవారీగా సమీక్షించారు. అనంతరం ఇన్‌ఛార్జి ఎంపిడిఒ విజయసారధి మాట్లాడుతూ వీరవాసరంలో తాగునీరు అందించడానికి ఒక యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తామన్నారు. అపారిశుధ్య పరిస్థితులను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలంటూ కార్యదర్శులను ఆదేశిస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, ఎంపిటిసి సభ్యులు కడలి నెహ్రు, వీరవల్లి ఉషా, బోను జోత్స్యదేవి, సర్పంచులు యర్రంశెట్టి శ్రీనివాసరావు, గెడ్డంభారతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి దుర్గాభవాని

## పాఠశాల నిర్మించాలని వినతి

**ప్రజాశక్తి - భీమవరం**

విద్యార్థులు చదువుకోవాలనుకున్నా ప్రభుత్వం పాఠశాల నిర్మించలేకపోవడం దారుణమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు విమర్శించారు. ఉండి మండలంలోని అర్తమూరులో పాఠశాల భవనం నిర్మించాలని కోరుతూ కెవిపిఎస్ బృందం శనివారం ఆర్‌డిఒ కె.శ్రీనివాసులరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా క్రాంతిబాబు మాట్లాడుతూ అర్తమూరులో ఎస్‌సి, బిసి విద్యార్థులకు పాఠశాల భవనం నిర్మించాలన్నారు. నూతన భవనం కోసం గ్రామంలో సుమారు 20 సెంట్ల భూమిని కేటాయించి పంచాయతీ బోర్డు, మండల పరిషత్‌లో ఏకగ్రీవ తీర్మానం చేశారని గుర్తుచేశారు. పలుమార్లు మండల, జిల్లా విద్యా శాఖాధికారులకు విన్నవించుకున్నా కనీసం పట్టించుకోలేదన్నారు. ఆర్‌డిఒ కె.శ్రీనివాసులరాజు స్పందిస్తూ వెంటనే జిల్లా విద్యాశాఖాధికారితో మాట్లాడి భవనం నిర్మించే ప్రయత్నం చేస్తామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు చిన్నం చిన్ననాగేశ్వరరావు, మాదాసి గోపీ, ఉండి మండలాధ్యక్షులు కింతాడ రమేష్, నాయకులు ప్రశాంత్ ఉన్నారు.

## వాలంటీర్‌కు సత్కారం

**ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్**

మండలంలోని వెలివెల గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న కాకర్లమూడి ప్రియాంకకు సేవా వజ్ర పరిష్కారం లభించడంతో గ్రామ సర్పంచి కందుల వెంకటేశ్వరరావు ఆమెను శనివారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మొల్లేటి కిషోర్, వైసిపి కన్వీనర్ మన్నే కోటేశ్వరరావు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రింటర్స్-డే వేడుకలు

**ప్రజాశక్తి - పాలకొల్లు**

ముద్రణ యంత్ర సృష్టికర్త, ప్రింటింగ్ పితామహుడు జోహన్నెస్ గూటెన్ బర్గ్ జయంతి వేడుకలు పాలకొల్లు మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో స్థానిక భవాని డిజిటల్ ప్రెస్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రత్నాప్రింటర్స్ అధినేత ముత్యాల రామారావు హాజరయ్యారు. తొలుత గూటెన్ బర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాగిత సూర్యనారాయణ, రేకపల్లి విజయ్, యాదరెడ్డి చిన్ని, తోట శ్రీను, పప్పుల దుర్గేష్, కాటంరెడ్డి శ్రీను, గజ్జరపు సురేష్, రఘురామ్, కఠారి దుర్గ, అంగర నరసింహం, గెద్దా పెద్దిరాజు, అల్లం హరి, గంధం యేసుపాదం, ఆకాశపు కిషోర్, రొక్కం వాసు, బైండర్ శ్రీను, జవ్వాది నాయుడు పాల్గొన్నారు.

## నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

**ప్రజాశక్తి - నరసాపురం**

పీచుపాలెం మున్సిపల్ హైస్కూలులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రెసిడెంట్ గన్నాబత్తుల సత్యవతి తెలిపారు. విజయవాడకు చెందిన హెల్ప్ సూపర్ మల్టీ స్పెషాలిటీ వైద్యులు వైద్య సేవలందిస్తారని తెలిపారు.

# ఉపాధ్యాయులు పద్మరాజేంద్ర ప్రతిభ

**ప్రజాశక్తి - కాళ్ల**

సీసలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు చెల్లుబోయిన పద్మ రాజేంద్ర సికింద్రాబాద్‌లో శనివారం నిర్వహించిన సేయింట్ థామస్ తమిళ్ కాదేడ్రాల్‌లో గాత్ర, సంగీత ప్రదర్శనలో పాల్గొని ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు సంపాదించుకున్నారు. సికింద్రాబాద్‌లో హాలీల్ మ్యూజిక్ స్కూల్ వారిచే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 300 మంది సంగీత వాయిద్యకారులతో నిర్విరామంగా ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భక్తి సంగీతం నిర్వహించారు. వాయిద్యాకారులు సంగీతపరికరాలు వాయించడంతోపాటు ఒకే గొంతుతో పాడడం అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి, న్యాయనిర్ణేత డాక్టర్ వసుధ అశోక్ అన్నారు. ఈ సామూహిక సంగీత కార్యక్రమం హాలేల్ మినిస్ట్రీస్ వ్యవస్థపకులు డి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన 300 మంది సంగీత కళాకారుల్లో సీసలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న చెల్లుబోయిన పద్మ రాజేంద్ర ఒకరు. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు సంపాదించుకున్నందుకు నిర్వాహకులు ఆగస్టిన్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు, పలువురు పద్మరాజేంద్రను అభినందించారు.

**చాలా సంతోషంగా ఉంది**
**చెల్లుబోయిన పద్మ రాజేంద్ర, ఉపాధ్యాయురాలు**

ప్రకృతిలో ప్రతి జీవి సంగీతాన్ని ఆస్వాదిస్తాయి. సంగీతం ఒక దివ్య ఔషధం వంటిది. సంగీతం, గానం పట్ల నాకుఉన్న ఇష్టం, సాధన చేయడం నాకు ఎంతో ఉపకరించాయి. ఈరోజు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం చాలా సంతోషం కలిగించింది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి - ఉండి**

మండలంలోని యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.50 లక్షలతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ల్యాబ్ నిర్మాణ పనులకు డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మరింతగా ఆరోగ్య సేవలందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా ల్యాబ్‌ను అత్యంత అధునాతన సదుపాయాలతో నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, గ్రామ సర్పంచి గోగులమండ చిన్న కృష్ణమూర్తి, స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన

**ప్రజాశక్తి - పాలకోడేరు**

భీమవరం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విస్సాకోడేరు మాతా శిశు సంక్షేమ కార్యాలయం ప్రాజెక్ట్ అధికారి టికెవి.లక్ష్మీకాంతం అధ్యక్షతన మహిళా చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయవాదులు డి.రాధకిరణ్మయి, బివి.సూర్య స్వాతి హాజరై మాట్లాడారు. అంగన్వాడీ పిల్లలకు గుడ్‌టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఒంటరి మహిళలు, అనాధ శిశువులను రక్షించేందుకు నూతనంగా జిల్లాలో శిశు గృహం ఏర్పాటు చేశారని, టోల్ ఫ్రీ 181 అని శిశు గృహ మేనేజర్ పి.జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది సిహెచ్.విజయ, న్యాయవాది బి.శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మార్టేరులో 'ప్రజల వద్దకు పితాని'

**ప్రజాశక్తి - ఆచంట**

రానున్న ఎన్నికల్లో ప్రజల మన్ననలతో టిడిపి, జనసేన కూటమి గెలుపొందడం ఖాయమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. పెనుమంట్ర మండలంలోని మార్టేరులో ప్రజల వద్దకు పితాని పాదయాత్ర 35వ రోజు శనివారం నిర్వహించారు. ఆచంట నియోజకవర్గ అభ్యర్థిగా పితాని సత్యనారాయణను ఖరారు చేయడంతో తెలుగుదేశం, జనసేన నేతలు మార్టేరులో సంబరాలు నిర్వహించారు.

## రామచంద్రరావుకు పివిఎల్ పరామర్శ

**ప్రజాశక్తి - ఉండి**

జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు కరిమెరక రామచంద్రరావు మాతృమూర్తి మహంకాళమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు పరామర్శించి మహంకాళమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు బైరెడ్డి గణపతి తండ్రి ఇటీవల మరణించగా గణపతి తండ్రికి నివాళులర్పించారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడిద వెంకటేశ్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షులు కరిమెరక మల్లికార్జున్, నాయకులు కరిమెరక శివనాగరాజు, శేషాద్రి శ్రీనివాస్, గెద్దా అప్పారావు, అడబాల నాని, గెద్దా రవికుమార్, కెల్లా రవికుమార్ పాల్గొన్నారు.

## సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి - గణపవరం**

గణపవరం పంచాయతీ పరిధిలోని జగన్నాథపురంలో రూ.పది లక్షలతో సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచి మూర అలంకారం భాస్కరరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ వాసుబాబు సహకారంతో గణపవరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. జగన్నాథపురంలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మూర భాస్కరరావు, నడింపల్లి సోమరాజు, ఎంపిటిసి సభ్యులు దండు రవి, కూచంపూడి రామకృష్ణంరాజు, వేగేశ్న రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

## ఎల్‌బి.చర్లలో అన్నదానం

**ప్రజాశక్తి - నరసాపురం**

మండలంలోని ఎల్‌బి.చర్ల గ్రామంలో కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### పాస్‌పోర్టు పోయినది

తమనంపూడి నాగేంద్రరెడ్డి, తండ్రి: రామచంద్రరెడ్డి అను నేను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పెనుమంట్ర నుండి ఆలమూరు వెళుతుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెంబరు **P1536329** గల పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

**తమనంపూడి నాగేంద్రరెడ్డి**
తండ్రి: రామచంద్రరెడ్డి
డోర్ నంబర్: 6-88/1ఎ, పల్లపు స్ట్రీట్,
పెనుమంట్ర మండలం, ప॥గో॥జిల్లా,
పిన్: 534124, సెల్: 9701469351

### మహారాజశ్రీ భీమవరం 3rd అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

**D.O.P. No. 151/2023**

*Between:*
పిటీషనర్: నీలం ఉషారాణి
రెస్పాండెంటు: నీలం రాజేష్ అనే రాంబాబు

**పిటీషనర్ తరఫు దాఖలు చేసిన పత్రికా ప్రకటన U/o. 5, రూల్ 20 CPC ప్రకారం**

పై నంబరు D.O.P. లో రెస్పాండెంటుకి శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినా తీసుకోనందున పత్రికా ప్రకటన ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం కోర్టు వారి ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీరు **ది. 15-3-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరయ్యి పై D.O.P. నందు సమాధానం తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానం చేయుదురు అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

**అడబాల శ్రీనివాసరావు**
**ఇంజేటి వెంకటేశ్వర్లు**
భీమవరం అడ్వకేట్స్, భీమవరం
20-02-2024 సెల్: 9441169939

### మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వారి కోర్టులో, జూనియర్ డివిజన్, తణుకు

**O.S. 346/2021**

మధ్య:
విజయ బ్యాంక్ Now బ్యాంక్ ఆఫ్ బరోడా, Rep. by its సీనియర్ మేనేజర్, తణుకు -వాది
మరియు
1. వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, డో.నెం. 4-115, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. సన్నిధిరాజు రామకృష్ణ, S/o. రామారావు, డో.నెం. 4-114, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

-ప్రతివాదులు

**ప్రకటన**

పై నెంబరు గ్రంథములో మీ ఇద్దరికి ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికిన్ని సమన్లు అమలు జరుగనందున శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన ఉత్తర్వులు ఇచ్చియున్నారు. పై నెంబరు గ్రంథము **ది. 26-02-2024వ తేదీకి వాయిదా అయి వున్నది.** కావున మీరిద్దరు ఈ ప్రకటన వెలువబడిన 30 రోజులలో శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో సదరు గ్రంథము మీ యొక్క పరోక్షములో తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

తణుకు **ఓ.ఎన్.కృష్ణ,** అడ్వకేట్
24-2-24 తణుకు, సెల్: 9848199440

### పబ్లిక్ నోటీస్

మా క్లయింట్స్ తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, కొప్పవరం గ్రామ కాపురస్తులు 1) కర్రి శత్రుముని రెడ్డి గారి కుమారుడు **వీర వెంకట సత్యన్నారాయణ రెడ్డి** 2) డిటో మండలం కుతుకులూరు గ్రామ కాపురస్తులు నల్లమిల్లి సత్యన్నారాయణ రెడ్డి గారి కుమారుడు **సత్యనారాయణ రెడ్డి** గార్ల వద్ద నుండి తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి పట్టణ కాపురస్తులు యాగ శ్రీనివాసు గారి భార్య **యాగ శ్రీలక్ష్మి** గారు ప్రామిసరీ నోట్లపై డబ్బులు అప్పు తీసుకొని సదరు సొమ్ముకు హామీగా ది.24-02-2011 సం॥రం తేదీన రిజిష్టర్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్, దస్తావేజు నెం:1318/2011న భీమడోలు సబ్ రిజిష్ట్రార్ వారి ఆఫీసులో మా క్లయింట్సుకు ఆస్తిని హామీగా చూపించి రిజిష్టర్ చేసియున్నారు. మా క్లయింట్స్‌కు రిజిష్టర్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ పై గల హక్కును కోరుచూ పశ్చిమ గోదావరి జిల్లా ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా శ్రీ 9వ అదనపు జిల్లా జడ్జివారు కోర్టు, కొవ్వూరు లో O.S.No.14/2022 నంబరును దావా వేసియున్నారు. దావా పెండింగ్‌లో ఉన్నది. మా క్లయింట్సుకు అందిన సమాచారం ప్రకారం యాగ శ్రీలక్ష్మి మరియు భీమడోలు మండలం, పూళ్ళ శివారు, M.M. పురం కాపురస్తులు వట్టి రవిచంద్ర గారి భార్య వెంకట శ్రీదేవి కలసి కొన్ని పత్రాలు సృష్టించి మా క్లయింట్సుకు డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ క్రింద రిజిష్టరు చేసిన ఆస్తిని, ప్రజలను మభ్యపెట్టి అమ్మాలని ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చినది. వట్టి వెంకట శ్రీదేవికి ఈ దిగువ షెడ్యూలు-ఎ, షెడ్యూలు-బీ ఆస్తిపై ఎటువంటి హక్కు లేదని, సదరు ఆస్తి ఎవరయినా కొన్న ఎడల నష్టపోవుదురని యావన్మందికి ఇందుమూలముగా తెలియచేయటమైనది.

**మా క్లయింట్సుకు డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ క్రింద రిజిష్టరు చేశిన ఆస్తి వివరాలు**

*షెడ్యూల్-ఎ:* పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల మండలం, భీమడోలు సబు రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన ఐ.యస్.రాఘవాపురం గ్రామ పంచాయితీకి చెందిన ఐ.యస్.రాఘవాపురం శివారు లక్ష్మీపురం గ్రామంలోనియున్న రి.స.నెం. 153 రు య.28-00 ట్లులో తూర్పు వైపున చేర్చి య.6-74 ట్లులో పడమర వైపున చేర్చి య.3-37 ట్లు హె.1-362 ర్లు భూమికి హద్దులు: *1వ ప్రతి:* *తూర్పు:* కోట్ని వెంకట సత్య కిషోర్ కుమార్ గారి భూమి. *దక్షిణం:* జడ్.పి. రోడ్డు. *పడమర:* నిడమర్తి సావిత్రి గారి భూమి. *ఉత్తరం:* గయాళ్ళు. ఈ హద్దుల మధ్య య.3-37 ట్లు. *2వ ప్రతి:* సదరు గ్రామంలోని రి.స.నెం.160 రు పూరా య.3-16 ట్లులో దక్షిణం వైపున చేర్చి య.3-00 ట్లులో కాలువ నిమిత్తం పోను మిగతా య.1-80 ట్లులో దక్షిణం య.0-90 ట్లు హె.0-364 ర్లు భూమికి హద్దులు: *తూర్పు:* వీర్ల అప్పారావు గారి భూమి. *దక్షిణం:* నిడమర్తి సావిత్రి వగైరాల భూమి. *పడమర:* పుంత. *ఉత్తరం:* కోట్ని వెంకట సత్య కిషోర్ కుమార్ గారి భూమి. ఈ హద్దుల మధ్య య.0-90 ట్లు భూమి. *షెడ్యూల్- బీ:* *3వ ప్రతి:* సదరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం, సబుడి నిమ్మలగూడెం గ్రామ పంచాయితీకి చెందిన నిమ్మలగూడెం గ్రామం తాలూకు రి.స.నెం.94 రు దాఖలా య.18-40 ట్లులో దక్షిణం వైపున చేర్చి య.10-00 ట్లులో దక్షిణం వైపున చేర్చి య.3-00 ట్లులో కాలువ నిమిత్తం య.0-55 ట్ల భూమి పోను మిగతా య.2-45 ట్లు భూమి హద్దులు: *తూర్పు:* రోడ్డు. *దక్షిణం:* పుంత. *పడమర:* కొండ్రెడ్డి పెద రామచంద్ర రావు గారి భూమి. *ఉత్తరం:* పట్టి వెంకట శ్రీదేవి గారి భూమి. ఈ హద్దుల మధ్య య.2-45 ట్లు భూమి వెరశి మూడు ప్రతులు దాఖలా మొత్తం య.6-72 ట్లు భూమి అందలి రివాజు నీటి వసరులు నీటి బోదెలు మామూలు మార్గములు బండ్ల దారులు రాకపోకలు హక్కులు యిందలి యావత్తు ఈజుమెంటు హక్కులు సహా.

రాజమహేంద్రవరం, **ఎస్.వీరరాఘవరెడ్డి, ఎస్.వీరేంద్రరెడ్డి,**
25-2-2024. అడ్వకేట్స్, రాజమహేంద్రవరం. సెల్: 93463 22113